మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

సంపుటి : 8
సంచిక : 36
పేజీలు : 3

శనివారం
23.08.2025


## ఓటరు నమోదుకు ఆధార్‌ను పరిగణలోకి

- ఈసీకి సుప్రీంకోర్టు ఆదేశం



**టీ మీడియా, ఆగస్ట్ 22,ఢిల్లీబ్యూరో** :కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు- ఓటరు టరు నమోదుకు ఆధార్‌ను పరిగణలోకి తీసుకోవచ్చు ధర్మాసనం బిహార్‌లో ఓటు కోల్పోయిన వారు తిరిగి ఓటు నమోదు చేసుకునేందుకు ఆధార్‌ను పరిగణలోకి తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. బిహార్‌లో జరిగిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై దాఖలైన పిటిషన్లను ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా బిహార్ రాజకీయ పార్టీలపై ఘాటు వ్యాఖ్యలు చేసింది.ఓటరు జాబితాను తొలగించిన 65 లక్షల మందికి ఎందుకు మద్దతుగా నిలబడలేదని పార్టీలను ప్రశ్నించింది. ఓటరు జాబితా సవరణ అంశంపై రాజకీయ పార్టీలు చొరవ చూపట్లేదన్న సుప్రీంకోర్టు, పార్టీల తీరును తప్పుపట్టింది. 85 వేల కొత్త ఓట్లు నమోదైతే బూత్‌స్థాయి ఏజెంట్ల నుంచి కేవలం రెండు అభ్యంతరాలే రావడమేంటని ప్రశ్నించింది. ఓటు కోల్పోయిన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్న సుప్రీంకోర్టు, జాబితా సవరణ ప్రక్రియ ఓటర్లకు సులభతరంగా ఉండాలని ఈసీకి సూచించింది.

# రాజకీయ నినాదంగా...

# మార్వాడీ గోబ్యాక్

## తెలంగాణ ఉద్యమ సమయంలో ఆంధ్ర గోబ్యాక్









మార్వాడి షాప్ లో నకిలి వస్తువులు

**టీ మీడియా, ఆగస్ట్ 22,హైదరాబాద్ బ్యూరో :** మార్వాడీ గో బ్యాక్ పంచాయితీ తెలంగాణలో రోజురోజుకి పెద్దదవుతోంది. మార్వాడీలకు వ్యతిరేకంగా స్థానిక వ్యాపారులు ఏకమవుతున్నారు. ఏకంగా రాష్ట్రవ్యాప్తంగా బంద్ నిర్వహించారు. అయితే మార్వాడీ గో బ్యాక్ ను తప్పుపడుతున్నాయి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు. మార్వాడీ గో బ్యాక్ వెనుక రాజకీయం ఉందా? గో బ్యాక్ ఆందోళనకు ముగింపు ఎప్పుడు? ఎలా? తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా ఆంధ్ర గో బ్యాక్ అని ఎన్నడూ నినదించని చాలా మంది ఉద్యమకారులు ఇప్పుడు మార్వాడీ గో బ్యాక్ అని ఎందుకు అంటున్నారు? అసలు ఈ మార్వాడీ గో బ్యాక్ నినాదం ఎత్తుకోవడానికి కారణం ఏంటి? ఇప్పుడే ఇది ఎందుకు మొదలైంది? . తెలంగాణ ఉద్యమ సమయంలోనూ మార్వాడీ గో బ్యాక్ నినాదం రాలేదు, ఇప్పుడు ఎందుకు ఎత్తుకున్నారు?"తెలంగాణ ప్రాంత ప్రజల మనోభావాలను గమనించాలి. మార్వాడీలు మా ఆర్థిక మూలాలపై దెబ్బకొడుతున్నారు. చేతి వృత్తులు, కుల వృత్తులు, వ్యాపారం అన్నింటిలోనూ మార్వాడీలు ఎక్కువైపోయారు. 98శాతం అన్ని రంగాల్లో వాళ్లే ఉన్నారు. తెలంగాణ వచ్చాక పదేళ్ల కాలంలో రాష్ట్రానికి పెద్ద సంఖ్యలో మార్వాడీలు వచ్చారు. ఇది ధనిక రాష్ట్రం కావడంతో మార్వాడీల కన్ను పడింది. పరివారం మొత్తం వచ్చేసింది. పలు వ్యాపారాలు పెట్టి ఆధిపత్యం చెలాయిస్తున్నారు. అందులోనూ జీరో మాల్, నకిలీ మాల్ మాల్ అమ్ముతున్నారు. క్రమక్రమంగా వ్యాపారాలు విస్తరించారు. వారు మనసు మార్చుకోవాలి.

### తప్పు చేశామా అని ఆలోచన చేయాలి.

తెలంగాణలో మాత్రమే కాకుండా ఏపీలో, కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్రలో మార్వాడీ గో బ్యాక్ ఉద్యమం ఎందుకు వచ్చిందో తెలుసుకోవాలి. చిన్న ఘర్షణ కారణంగా తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆమన్‌గల్‌తో మొదలైంది .'మీరొచ్చి మా కడుపు కొడుతున్నారు.. మా ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారు'అని మార్వాడీల ఉనికిని ప్రశ్నిస్తోంది తెలంగాణలో లోకల్ వర్తక సమాజం. కానీ, తమపై వ్యతిరేకత కృత్రిమమే అంటున్న మార్వాడీలు, తిప్పికొట్టే ప్రయత్నాన్నీ ముమ్మరం చేశారు. సెంటిమెంట్‌తోనే కౌంటర్లు ఇస్తున్నారు. గుజరాత్ మా జన్మభూమి, తెలంగాణ మా కర్మభూమి.. ఇక్కడే పుట్టాం..ఇక్కడే పెరిగాం.. తాత ముత్తాతల నుంచి ఇక్కడే ఉంటున్నాం.. మేమూ మీ వాళ్లమే అంటున్నారు. పైగా, డిప్యూటీ సీఎంతో తమకున్న దగ్గరి బంధుత్వాన్ని గుర్తు చేస్తూ, మేమూ లోకలే అని గట్టిగా వాదిస్తోంది తెలంగాణలో మార్వాడీ సొసైటీ.డూప్లికేట్ వస్తువులు అమ్మితే కస్టమర్లు ఎలా వస్తారు.. ఇన్నాళ్లూ మమ్మల్ని ఎలా నమ్మారు? అని నిలదీస్తున్నారు మార్వాడీలు. బీహార్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల నుంచి వేలామంది కార్మికులు పనికోసం ఇక్కడికి వచ్చి బతుకుతున్నారు. వాళ్లతో లేని పేచీ తమతో మాత్రమే ఎందుకు అనేది మార్వాడీల వాదన. హక్కుల గురించి మాట్లాడ్డం మాకూ తెలుసు అంటున్నారు గుజరాతీ తెలుగోళ్లు. అటు.. మార్వాడీల అంశాన్ని జాతీయవాదానికి ముడిపెడుతూ భారతీయ జనతా పార్టీ కూడా కోరస్ ఇస్తోంది. దేశంలో ఎక్కడివాళ్లు ఎక్కడైనా వ్యాపారం చేసుకోవచ్చన్న వాదనకు బలం చేకూరుస్తోంది.

### ప్రధాన డిమాండ్లు..

ఇక తెలంగాణ రాష్ట్రంలో కొత్త షాప్ పెట్టొద్దు. ఇదే మా ప్రధాన డిమాండ్.లి ఇప్పటివరకు వచ్చింది చాలు, దోచుకుంది చాలు.కల్తీ లేని వ్యాపారం చేయాలి, జీఎస్టీ కట్టాలి, రసీదు ఇవ్వాలి.మార్వాడీల షాపుల్లో మా వాళ్లకు ఉద్యోగాలు కల్పించాలి.

### జిఘ్నేశ్- మార్వాడీ అసోసియేషన్ అధ్యక్షుడు


మేము గుజరాతీ మార్వాడీలం. తెలంగాణలో వందల ఏళ్లుగా ఉంటున్నాం. ఇక్కడే పుట్టాం, ఇక్కడే పెరిగాం. గొడవలు పెట్టుకోవడానికి రాలేదు. కలిసిమెలిసి ఉండాలని బిజినెస్ చేస్తున్నాం. కొన్ని దుష్ట శక్తులు సనాతన ధర్మంపై దాడి చేయాలనే సింగిల్ అజెండాతో ముందుకెళ్తున్నాయి. గుజరాతీలు దేశద్రోహులు అనడం కరెక్టేనా? గుజరాతీ, మార్వాడీ గో బ్యాక్ అనటం కాదు.. మనమంతా భారతీయులం. మనం చెప్పాల్సింది చైనా గో బ్యాక్, వెస్ట్రన్ కల్చర్ గో బ్యాక్. పిజ్జా, బర్గర్, కోకోకోలా, కేఎఫ్ సీ గో బ్యాక్ అని చెప్పాలి. వ్యాపారంలో కాంపిటిషన్ ఉంటుంది. మార్వాడీల సరుకు డూప్లికేట్ అనటం కరెక్ట్ కాదు. అన్ని వ్యాపారులు మేము చేయటం లేదు. 10, 12 వ్యాపారాలే చేస్తున్నాం. డూప్లికేట్ సరుకు అమ్మటం లేదు, జీఎస్టీ కడుతున్నాం. అందరం కలిసి మెలిసి ఉండాలని రాజ్యాంగం చెబుతుంది. ఎవరైనా ఎక్కడైనా నివాసం ఉండొచ్చు, వ్యాపారం చేసుకోవచ్చు. డూప్లికేట్ సరుకు అమ్మడం తప్పే. ఎవరు చేసినా తప్పు తప్పే. దానికి పరిష్కారం కనుగొనాలి. అంతేకానీ గో బ్యాక్ అనడం కరెక్ట్ కాదు" అని మార్వాడీల వాదనను వినిపించారు జిగ్నేశ్.

### వెళ్లిపోండి అనిచెప్పటం లేదు- రాఘవేంద్ర రెడ్డి వ్యాపారి, నల్గొండ

**"మార్వాడీ గో బ్యాక్ అంటే.. పాత మార్వాడీలంతా వెళ్లిపోండి అని చెప్పటం లేదు. ఇప్పటివరకు వ్యాపారాలు చేసుకుంటున్న వారిని ఎవరినీ వెళ్లిపోమని చెప్పడం లేదు. దొంగ సామాను అమ్మే వాళ్లని, జీఎస్టీ ట్యాక్స్ కట్టకుండా గవర్నమెంట్ కు వ్యతిరేకంగా ఉన్న వాళ్లని వెళ్లిపోవాలని అంటున్నాం. మా పొట్ట కొట్టే వాళ్లని మేము ప్రోత్సహించాలా మీరంతా వెళ్లిపోండి అని మేము చెప్పటం లేదు. కొత్త వాళ్లు రాకుండా, మా వ్యాపారాలకు ఇబ్బంది కలగకుండా చేయమని మాత్రమే మేము చెబుతున్నాం" అని నల్గొండకు చెందిన వ్యాపారి రాఘవేంద్ర అన్నారు.**

# కూకట్‌పల్లి బాలిక హత్య కేసు

### పోలీసుల అదుపులో పదో తరగతి బాలుడు




**టీ మీడియా,ఆగస్టు 22,హైదరాబాద్ బ్యూరో:** కూకట్‌పల్లి బాలిక హత్య కేసును పోలీసులు ఛేదించారు. పదో తరగతి బాలుడు ఈ హత్య చేసినట్లు దర్యాప్తులో పోలీసులు గుర్తించారు. బాలుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ నెల 18న మధ్యాహ్నం సమయంలో ఇంట్లో ఎవరు లేరని గుర్తించి చోరీకి వెళ్లగా బాలిక ఉండడంతో హత్య చేసినట్లు గుర్తించారు. చోరీ ఎలా చేయాలో ముందే పేపర్‌పై రాసుకున్నాడు. దొంగతనానికి వెళ్లేటప్పుడు తన వెంట కత్తి తీసుకెళ్లాడు. సహస్ర తల్లిదండ్రులు బయటికి వెళ్లిన తర్వాత ఇంట్లోకి చొరబడ్డాడు. రూ.80 వేలు దొంగతనం చేశాడు.దొంగతనం చేస్తుండగా బాలుడిని చూసి సహస్ర కేకలు పెట్టింది. దీంతో భయపడిపోయిన బాలుడు.. ఆమెపై కూర్చుని గొంతు నులిమాడు.

### అసలేం జరిగింది

సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం ముక్తాక్యాసారం గ్రామానికి చెందిన దంపతులు ఐదేళ్లుగా కూకట్‌పల్లి సంగీత్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. తండ్రి స్థానికంగా మెకానిక్ షెడ్డులో పనిచేస్తుండగా, తల్లి ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్. వీరికి కుమార్తె (10), కుమారుడు(7) ఉన్నారు. బాలిక బోయిన్‌పల్లిలోని కేంద్రీయ విద్యాలయంలో ఆరో తరగతి చదువుతోంది. కుమారుడు ఇంటికి సమీపంలోని బడికి వెళ్తున్నాడు. సోమవారం ఉదయం యథావిధిగా తల్లిదండ్రులు విధులకు వెళ్లగా, వారి కుమారుడు స్కూల్?కు వెళ్లాడు. క్రీడోత్సవాల నేపథ్యంలో పాఠశాలకు సెలవు ఇవ్వడంతో బాలిక ఒంటరిగా ఇంట్లో ఉంది.

**కేకలు వేయడంతో :** తమ్ముడి స్కూల్‌కు వెళ్లి తానే లంచ్ బాక్సు ఇస్తానని బాలిక చెప్పింది. దీంతో తల్లి భోజనం సిద్ధం చేసింది. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో 'లంచ్ బాక్సు తీసుకురాలేదేమంటూ' స్కూల్ సిబ్బంది కృష్ణకు ఫోన్ చేయడంతో ఆయన హుటాహుటిన ఇంటికి వెళ్లారు. తలుపు బయట నుంచి గడియ పెట్టి ఉండటంతో తెరిచారు. కుమార్తె శరీరంపై కత్తిపోట్లతో మంచంపై విగతజీవిగా కనిపించడంతో భయభ్రాంతులకు గురై గట్టిగా కేకలు వేశారు. ఇరుగుపొరుగు వారు పోలీసులకు సమాచారమిచ్చారు.

**పోస్టుమార్టం రిపోర్టు ప్రకారం :** బాలిక శరీరంపై 20వరకు కత్తి గాయాలున్నాయి. మెడపైనే 10 పోట్లు ఉన్నాయి. పోస్టుమార్టం ప్రాథమిక రిపోర్ట్ ప్రకారం హత్య సోమవారం ఉదయం 9.30-10.30 గంటల మధ్య జరిగినట్లు సమాచారం. ఆ సమయంలోనే బాలిక కేకలు వినిపించినట్లు పక్క బిల్డింగులో నివసించేవారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. డాగ్‌స్క్వాడ్, క్లూస్ టీం సభ్యులు ఆధారాలు సేకరించారు. జాగిలం ఘటనా స్థలం నుంచి నేరుగా
కా ం డ కా

# తెలంగాణలో.. హెలీ టూరిజం

### -పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు




**టీ మీడియా ,ఆగస్టు 22 కొల్లాపూర్ :** తెలంగాణలో హెలీ టూరిజాన్నిఅభివృద్ధి త్వరలోనే ప్రారంభించనున్నామని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పర్యాటకులను విశేషంగా ఆకర్షించే విధంగా హెలీ టూరిజం నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.రూ. 68.10 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సోమశిల వెల్‌నెస్ , స్పిరిచ్యువల్ రిట్రీట్, నల్లమల ప్రాజెక్టు అభివృద్ధి పనులకు మంత్రి శుక్రవారం శంకుస్థాపన చేశారు. అమరగిరిలోరూ. 45.84 కోట్ల వ్యయంతో అమరగిరి ఐలాండ్ వెల్‌నెస్ రిట్రీట్ నిర్మాణ పనులు, రూ. 1.60 కోట్లతో సోమశిల వీఐపీ ఘాట్-బోటింగ్ పాయింట్ కోసం ట్రెంచింగ్ పనులకు భూమిపూజ చేశారుఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. గగనతలంలో కొద్దిసేపు విహరింపజేసి పర్యాటకులకు అహ్లాదాన్ని, అనుభూతిని కల్పించేందుకు హెలీ టూరిజం నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఈజ్ మై ట్రిప్ సంస్థ సహకారంతో హైదరాబాద్ నుంచి సోమశిల అక్కడి నుంచి శ్రీశైలం మీదుగా హైదరాబాద్‌కు హెలీ టూరిజం నిర్వహణకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. దీని వల్ల పర్యాటక రంగం కొత్తమలుపు తిరుగుతుందని పేర్కొన్నారు.పర్యాటక ఆతిథ్యానికి తెలంగాణ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని వెల్లడించారు. స్వదేశీ, విదేశీ పర్యాటకుల సంఖ్యను పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. విదేశీ పర్యాటకుల సంఖ్యను పెంచేందుకు మౌలిక వసతుల కల్పనతో పాటు విస్తృత ప్రచారం నిర్వహిస్తామని మంత్రి వివరించారు. టూరిజం ప్రాజెక్టుల అభివృద్ధి వల్ల రాష్ట్ర ఆదాయం పెరుగుతుందని, ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.సోమశిల-సిద్దేశ్వరం ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం పూర్తైతే దూరాభారం తగ్గడంతో పాటు పర్యాటకుల సంఖ్య పెరుగుతుందన్నారు. పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యాటక అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, కలెక్టర్ బదావత్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# పడకేసిన పారిశుధ్యం

- విజృంభిస్తున్న జ్వరాలు
- కంపు కొడుతున్న డ్రైనేజీలు



**టీ మీడియా,ఆగస్టు 22, ఉమ్మడి మెదక్ బ్యూరో :** పల్లెల అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. 19 నెలలుగా పల్లెలకు రూపాయి నిధులు విడుదల చేయకపోవడంతో అభివృద్ధి కుంటుపడింది. సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. వర్షాలకు అంతర్గత వీధులు చెరువులను తలపిస్తున్నాయి. వీధులన్నీ చిత్తడి చిత్తడిగా మారాయి. గ్రామాలను పట్టించుకున్న వారు కరువయ్యారు.వానకాలం కావడంతో పారిశుధ్యం పడగ విప్పుతున్నది. దోమలు విజృంభిస్తున్నాయి.గ్రామీణులు జ్వరాలు బారిన పడుతున్నారు. ప్రత్యేకాధికారుల పాలన పంచాయతీ కార్యదర్శులపైనే భారం మోపడంతో వారు అప్పులు తెచ్చి చేతనైన కాడికి పనులు చేస్తున్నారు. జీపీలకు నిధులు రాకపోవడంతో తాము ఏమిచేయలేమని పంచాయతీ కార్యదర్శులు చేతులెత్తేశారు. ప్రభుత్వం జీపీలకు ఇప్పటి వరకు రూపాయి నిధులు విడుదల చేయలేదు. పంచాయతీ కార్మికులకు నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లోనే ఉన్నాయి. పల్లెలకు నిధుల విడుదల చేయడంపై, గ్రామాల అభివృద్ధి, పారిశుధ్య కార్మికుల వేతనాలు చెల్లంచడం, కార్యదర్శులు కష్టాలను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు.

### వణికిస్తున్న జ్వరాలు

గ్రామాల్లో పారిశుధ్యం పడకేయడంతో రోజురోజుకు ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. డెంగీ, టైఫాయిడ్, మలేరియా జ్వరాలు, ఒళ్లు నొప్పులు తదితర వాటితో ఇబ్బంది పడుతున్నారు. గడ్డి విపరీతంగా పెరగడంతో పాటు పారిశుధ్యం లోపించి పల్లెలు అధ్వానంగా మారాయి. ఇంటింటా చెత్త సేకరణ సరిగ్గా జరగడం లేదు. బీఆర్ఎస్ హయాంలో వర్షాకాలం రాగానే పల్లెప్రగతి కార్యక్రమాన్ని ప్రారంభించి, అందుకు తగ్గట్టుగా నిధులు విడుదల చేసి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచింది.దీంతో అప్పట్లో ఇంతగా విషజ్వరాలు, సీజనల్ వ్యాధులు ప్రబలలేదు. తక్కువ సంఖ్యలో మాత్రమే కేసులు నమోదయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలను విస్మరించడంతో గ్రామాలు, తండాలు మంచం పడుతున్నాయి. దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. డెంగీ కేసులు భారీగా నమోదవుతున్నాయి. ఇటీవల డెంగీ బారినపడి ఉమ్మడి మెదక్ జిల్లాలో పలువురు చనిపోయారు.తాగునీటి సరఫరా పైప్‌లైన్ లీకేజీలు, వాటర్ ట్యాంకులు అపరిశుభ్రంగా ఉండడంతో నీటి కలుషితం జరుగుతున్నది. జీపీలకు నిధులు రాక ఈ పనులన్నీ పంచాయతీ సిబ్బంది చేయించలేక పోతున్నారు.దీంతో ప్రజలపై ప్రభావం చూపుతున్నది.ప్రభుత్వ కార్యక్రమాలు అమలు చేయాలంటే పంచాయతీ కార్యదర్శులకు భారంగా మారింది. గ్రామ పంచాయతీల్లో రూపాయి నిధులు లేక ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికే చిన్న చిన్న అవసరాలకు తోడుగా గ్రామాల్లో ప్రధానంగా బోరు మోటర్లు, వీధిలైట్లు, పారిశుధ్య పనులకు జేబులో నుంచి ఖర్చుపెట్టామని, ప్రభుత్వం నుంచి బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జీపీ చెత్త సేకరణ ట్రాక్టర్లు మూలకు పడ్డాయి. డంపుయార్డులు, వైకుంఠ ధామాల నిర్వహణ అధ్వానంగా మారింది. వెరసి కాంగ్రెస్ పాలనలో గ్రామసీమలు కళతప్పాయి.

# ప్రజల ప్రాణాలతో చెలగాటమా?

- లైసెన్స్ తీసుకున్న కేబుళ్లు తప్ప ఏవీ ఉంచవద్దు
- ఘటనపై జడ్జి ఉద్వేగభరిత వ్యాఖ్యలు




**టీ మీడియా, ఆగస్ట్ 22,హైదరాబాద్ బ్యూరో :** జీహెచ్ఎంసీలో లైసెన్స్ తీసుకున్న కేబుళ్లు తప్ప ఏవీ ఉంచవద్దని తెలంగాణ అత్యున్నత ధర్మాసనం ఆదేశించింది. రామంతాపూర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపులో దురదృష్టవశాత్తు రథానికి కేబుల్ వైరు తగిలి ఐదుగురు మృతి చెందిన సంగతి తెలిసిందే. దీంతో విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను యుద్ధప్రాతిపదికన తొలగించాలని విద్యుత్? శాఖ మంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి సిబ్బంది కేబుళ్లను ఎక్కడికక్కడ తొలగించారు. దీనిపై ఎయిర్‌టెల్ సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ నగేష్ భీమపాక మరోసారి విచారణ చేపట్టారు. ప్రజల ప్రాణాలకు బాధ్యులెవరని న్యాయమూర్తి పిటిషనర్లను ప్రశ్నించారు.ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటంపై జస్టిస్ నగేష్ భీమపాక తీవ్రవ్యాఖ్యలు చేశారు. రామంతాపూర్‌లో ఐదుగురు మరణించిన ఘటన గురించి న్యాయమూర్తి ప్రస్తావించారు. బర్త్‌డే రోజే తన తండ్రికి తలకొరివి పెట్టిన బాలుడి ఘటనపై ఉద్వేగభరిత వ్యాఖ్యలు చేశారు. కేకు కోయాల్సిన 9 ఏళ్ల బాలుడు తలకొరివి పెట్టడం కలిచివేసిందని జస్టిస్ నగేశ్? భీమపాక అన్నారు. విద్యుత్ ప్రమాదంపై ఎవరికి వారు చేతులు దులుపేసుకుంటే ఎలా అని సూటిగా ప్రశ్నించారు.పసి హృదయం పగిలిపోయింది, అందరం బాధ్యులమేనని న్యాయమూర్తి అన్నారు. సమాజం సిగ్గుతో తలదించుకోవాలని, చలన రహిత చట్టాలతో ప్రజల ప్రాణాలు ఎలా కాపాడగలమని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైర్ల బరువుతో స్తంభాలు ఒరిగిపోతున్నాయన్న పిటిషనర్ల వాదనపై జస్టిస్ నగేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మామూళ్లతో కొందరు విద్యుత్? ఉద్యోగుల జేబులు బరువెక్కుతున్నాయని అన్నారు. ఒకరినొకరు నిందించుకోకుండా ఇలాంటివి పునరావృతం కానివ్వొద్దని సూచించారు.చట్టాలు కఠినంగా ఉంటే అమలు చేయలేం, సులభంగా ఉంటే ప్రజలు ఆచరించరని వ్యాఖ్యానించారు. స్తంభాలపై అన్ని వైర్లు నల్లగా ఉన్నందున గుర్తుపట్టలేకపోయామని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. కరెన్సీనోట్లపై ఉన్న గాంధీని మాత్రం బాగానే గుర్తుపడతారని జస్టిస్ నగేష్ భీమపాక అధికారులకు చురకలంటించారు.

## నకిలీ విద్యుత్ పరికరాలు

# పట్టివేత












## డొంక కదిలించిన స్పీడ్ సెర్చ్ అండ్ సెక్యూరిటీ ప్రముఖ కంపెనీల పేరుతో అమ్మకం

**టీ మీడియా, ఆగస్ట్ 22,హైద్రాబాద్ :** ప్రముఖ యమ్ ఎస్ హవెల్స్ ఇండియా లిమిటెడ్ , గార్డు, హవెల్స్ ఇండియా లిమిటెడ్ , సూర్యరోహిణి ఇండియా లిమిటెడ్, ఏం ఎస్ గోల్డ్ మెడల్ ఏలెక్ట్రికల్ ఇండియా లిమిటెడ్ కి చెందిన అసలు ను పోలీన నఖిలి లు అమ్ముతూ హైద్రాభాద్ లో కొంత మంది పట్టు బడ్డారు అబిడ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోఅబిడ్స్ రోడ్లో ఇద్దరు వ్యక్తులు నారాయణ సింగ్ పురోహిత్ , జిటెండర్ కుమార్ నకిలీ ఎమ్/ఎస్-హవెల్ యొక్క మిషైట్/లుక్ ప్రొడక్ట్స్ రోష్ని లిమిటెడ్, మొదలైనవి. ట్రేడ్ మార్క్,కాపీరైట్ చట్టం ఉల్లాంఘన చేయడం ద్వారా అమ్మకం చెస్తున్నారు. వారిపై ఎఫ్ ఐ ఆర్ 210/2025నమోదు అయింది.వారిచ్చిన సమాచారం మేరకు సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధి లో తనిఖీ లు చేసి మరికొన్ని కంపెనిల వి పట్టు కొన్నారు.తనిఖిలు చేసి మొత్తము ముగ్గరిని అదులోకి రెండు వెర్వేరు వెరువేరుకేసులు నమోదు చేసారు. ట్రేడ్ మార్క్,కాపీరైట్ చట్టం ఉల్లాంఘన చేయడం ద్వారా అబిడ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ,అబిడ్స్ రోడ్లో ఇద్దరు వ్యక్తులు నారాయణ సింగ్ పురోహిత్, జిటెండర్ కుమార్ నకిలీ ఎమ్/ఎస్-హవెల్ యొక్క మిషైట్/లుక్ ప్రొడక్ట్స్ రోష్ని లిమిటెడ్, మొదలైనవి. నఖిలి విద్యుత్ వైర్లను అమ్మకంచెస్తున్నారు. అమాయక కస్టమర్లను మోసం చేసి, చట్టవిరుద్ధంగా సులభంగా డబ్బు సంపాదించడం ద్వారా అవసరమైన ఉత్పత్తులను విక్రయిస్తున్నారు .

### పోలీస్ లు తెలిపిన వివరాలు ప్రకారం.....

స్పీడ్ సెర్చ్ అండ్ సెక్యూరిటీ నెట్వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్కు చెందిన జి వినోద్ దర్యాప్తు అధికారం పొందాడని , ట్రేడ్మార్క్ ,కాపీరైట్లను ఉల్లంఘించే పార్టీలపై చట్టపరమైన చర్య తీసుకోవడానికి తనకు అధికారం ఇచ్చిందని పేర్కొన్నారు. అతనుచేసిన ఫిర్యాదు లోని వివారాలు ప్రకారం. అబిడ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోఅబిడ్స్ రోడ్లో ఇద్దరు వ్యక్తులు నారాయణ సింగ్ పురోహిత్ , జిటెండర్ కుమార్ నకిలీ ఎమ్/ఎస్-హవెల్ యొక్క మిషైట్/లుక్ ప్రొడక్ట్స్ రోష్ని లిమిటెడ్, మొదలైనవిహావెల్స్ ఇండియా లిమిటెడ్ మరియు వంటి ప్రఖ్యాత బ్రాండ్ల నకిలీ విద్యుత్ వైర్లను కాపీరైట్ చట్టం ఉల్లాంఘన చేయడం ద్వారా అమ్మకం చెస్తున్నారనీ అక్కడి ఎస్ ఐ ఎన్ గురెందర్ గౌడ్ తెలిపారు ఇక్కడ పట్టు పడిన వారి సమాచరం మెరకు సుల్తాన్ బజార్ లో అక్కడి పోలీస్ లుతనిఖిలుచేసారు. సుల్తాన్ బజారు స్టేషన్ అధికారి వివరాలుప్రకారంనకిలీ లు విక్రయించడం వల్ల వినియోగదారుల మోసం,ప్రభుత్వ కంపెనీలకు ఆదాయ నష్టం వాటిల్లిందని ఫిర్యాదు దారు ఆరోపంచారు..హైదరాబాద్లో ఈ నకిలీ ఉత్పత్తులను కలిగి ఉండి విక్రయిస్తున్నట్లు ధనరాజ్ పురోహిత్ గురించి ప్రత్యేకంగా పేర్కొన్నారు.కాపీరైట్ చట్టం మరియు బి ఎన్ ఎస్ యొక్క సంబంధిత విభాగాలను ఉల్లంఘించినట్లు పేర్కొంటూ, ఈ నకిలీ ఉత్పత్తులను అమ్మడంలో పాల్గొన్న నేరస్థులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు కోరారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ 187/2005 సెక్షన్(లు) 318(4).349 దీమీ.63 ,హెచ్ ఎన్ఎస్ కాపీ రైట్ యాక్ట్ సెక్షన్ 63లో కేసునమోదు చేశారు దర్యాప్తును పంతం సాయిరాం ఎస్ ఐ చేస్తున్నారు. అటువంటి కార్యకలాపాలలో పాల్గొనే వ్యక్తులు/సంస్థలు ఈ అక్రమ వాణిజ్యంలో మునిగిపోవడం ద్వారా 63, 65 కాపీరైట్ చట్టం మరియు బిఎన్ఎస్ల సెక్షన్ 318 మొదలైన నిబంధనలను స్పష్టంగా ఉల్లంఘిస్తున్నాయని మరింత సమర్పించబడింది. సుల్తాన్ బజార్ స్టేషన్ పరిధిలో, ధన్రాజ్ పురోహిత్, వయసు: 47 సంవత్సరాలు ఇంటి నంబర్ 1-5-354, పూసాల్బాస్టి, జంబాగ్, హైదరాబాద్, పిహెచ్. అతను అదే ఉత్పత్తులను అమ్ముతూ అమాయక కస్టమర్లను మోసం చేసి, చట్టవిరుద్ధంగా సులభంగా డబ్బు సంపాదించడం ద్వారా అవసరమైన ఉత్పత్తులను విక్రయిస్తున్నాడు, నకిలీలు ఏం ఎస్ హవెల్స్ ఇండియా లిమిటెడ్, ఏం ఎస్ గోల్డ్మెడల్ వైర్లు, వ్యవస్థల యొక్క నకిలీ/రూపాన్ని విక్రయించే దుర్మార్గపు కార్యకలాపాలలో పాల్గొంటున్నారని సుల్తాన్ బజారు ఎస్ ఐ పంతం సాయిరాం తెలిపారు .

## భద్రత చెక్ అందజేత...

- పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం...
- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా...



**టీ మీడియా, ఆగస్టు 22,రామగుండం ప్రతినిధి:**రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ రామకృష్ణపూర్ పోలీస్ స్టేషన్ లో ఎఎస్ఐ గా విధులు నిర్వహిస్తూ ఎం. వెంకట్ రెడ్డి,ఎఎస్ఐ-70 అనారోగ్యంతో మరణించగా, ఆయన భార్య శ్రీలత కి భద్రత ఎక్స్గ్రేషియా 8,00,000/- రూపాయల చెక్ ను శుక్రవారం రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తన కార్యాలయం లో వారికి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మరణించి ఎ ఎస్ ఐ కుటుంబ ప్రస్తుత స్థితిగతులను సీపీ అడిగి తెలుసుకోవడంతో పాటు, వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేవిదంగా చూస్తామని తెలియజేశారు.పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం తో పాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని సీపీ అన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి,ఏఓ శ్రీనివాస్,రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులసంఘంఅధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అమ్మ పరివార సంస్థ చేయుత...



**టీ మీడియా,ఆగస్టు 22,రామగుండం ప్రతినిధి:** అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎన్విరామంగా నిర్వహించే గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ఓ నిరుపేద కుటుంబానికి శుక్రవారం చేతనందించడం జరిగింది.స్థానిక గోదావరిఖని 8 ఇంక్లైన్ కాలనీ కి చెందిన కీశే:కామెర రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా,నిరుపేదలైన వారి కుటుంబ పరిస్థితిని అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థకు స్థానికులు తెలపడంతో శుక్రవారం ఆ కుటుంబానికి తక్షణ సహాయం కింద అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ దాత అఖిలేష్ సౌజన్యంతో,గిఫ్ట్ ఎ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ఆ కుటుంబానికి 25 కేజీల బియ్యం,సుమారు రూ.3,000 విలువైన కిరాణా సరుకులు అందజేయడం జరిగింది.ఆ కుటుంబానికి ప్రతినెల నిత్యవసర సరుకులు అందజేస్తామని,రాజయ్య కుమారుని విద్యాభ్యాసానికి తప్పక చేయూతను అందిస్తామని, ఆ కుటుంబానికి అమ్మ పరివార్ సంస్థ నిర్వాహకులు నాగరాజు భరోసానందించారు.ఆపదలో ఉన్న కుటుంబాలకు ఇలాంటి సహాయం అందించడం ద్వారా,సమాజంలో మానవత్వం నిలబెట్టడమే తమ లక్ష్యమని అమ్మ పరివార్ ప్రతినిధులు తెలిపారు.అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ ఎల్లప్పుడూ నిరుపేదలకు,వృద్ధులకు, అనాథలకు ఆపదలో అండగా నిలబడుతుంది. సమాజంలో ఎవరు ఇబ్బందుల్లో ఉన్నా, అటువంటి వారిని ఆదుకోవడం మా ప్రధాన కర్తవ్యమని సంస్థ నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాగరాజు,పారిపల్లి రాజు, మంద రవి,కరణ్,పలువురు సేవా కార్యక్రమ సభ్యులు పాల్గొన్నారు.



## నిస్వార్ధంగా సేవలందించిన శ్రీనివాస్

### - ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాగూర్...

**టీ మీడియా,ఆగస్టు 22,రామగుండం ప్రతినిధి:**మున్సిపల్కార్యాలయంలో,నిస్వార్ధంగా సేవలందించిన శ్రీనివాస్ గత సంవత్సరం అనారోగ్యంతో పరమపదించారు. రామగుండం 27వ.డివిజన్ లో వారి నివాసంలో వారి ప్రథమ వర్ధంతి సందర్భంగా,శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాగూర్ పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ సేవలను స్మరించుతూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు,వివిధ విభాగల అధ్యక్షులు, తదితరులు ఉన్నారు.

## సమస్యకీ ముందే జాగ్రత్తలు

- సీఎం చంద్రబాబు
- కాకినాడలో గ్యాస్ లీక్ ఘటనపైనా ఆరా



**టీ మీడియా,ఆగస్టు 22, అమరావతి బ్యూరో :**గోదావరి, కృష్ణా నదులకు ఎగువ నుంచి వస్తున్న భారీ ప్రవాహాలు దృష్ట్యా దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు కోరారు. నష్ట నివారణకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎరువులు, పురుగుమందుల కొరత ఉండకూడదని చెప్పారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, దారి మళ్లించినా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాకినాడ సమీపంలో గ్యాస్ లీక్ ఘటనపైనా సీఎం ఆరా తీశారు. దిల్లీ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు రాష్ట్రంలోని పరిస్థితులపై సీఎస్, డీజీపీలతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వరదలు, ఎరువుల కొరత, గ్యాస్ లీక్ ఘటనల పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.కృష్ణా, గోదావరి నదులకు వస్తున్న వరద ప్రవాహాలు, పలు ప్రాంతాల్లో నీట మునిగిన పంటలు, నివాస సముదాయాలకు సంబంధించిన వివరాలను అధికారులు సీఎంకు తెలిపారు. కృష్ణా నదికి ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాలతో శ్రీశైలం నుంచి 5.20 లక్షలు, నాగార్జున సాగర్ నుంచి 4.32 లక్షలు, పులిచింత నుంచి 4.07 లక్షలు, ప్రకాశం బ్యారేజ్ నుంచి 4.53 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. గోదావరి నదిలోనూ భారీగానే వరద ప్రవాహాలు వస్తున్నాయని ప్రస్తుతం ధవళేశ్వరం బ్యారేజ్ నుంచి 13,42,307 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతోందని వివరించారు.

### తప్పుడు ప్రచారాలకు తావు లేకుండా

గోదావరి వరదల కారణంగా పరివాహక ప్రాంతంలోని లంక గ్రామాలు, పోలవరం ముంపు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని అధికారులు తెలిపారు. ఈ ప్రాంతాల్లో ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడంతో పాటు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. అధికారం యంత్రాంగం సమస్య వచ్చిన తరువాత స్పందించటం కంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముందస్తు సన్నద్ధతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని చెప్పారు. వరదలు, భారీ వర్షాలపై ఆయా ప్రాంతాల ప్రజల ఫోన్లకు నిరంతరం ఖచ్చితమైన సమాచారం ఇచ్చి తప్పుడు ప్రచారాలకు తావు లేకుండా చూడాలని దిశానిర్ధేశం చేశారు.

### ఎరువుల కొరత లేకుండా

రాష్ట్రంలో ఎరువులు, పురుగుమందుల లభ్యత, సరఫరా అంశంపైనా వివరాలు అడిగిన సీఎం ఎరువుల కొరత సమస్య లేకుండా అధికార యంత్రాంగం పని చేయాలని సూచించారు. విజిలెన్స్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ఎరువులు దారి మళ్లకుండా, ధర పెరగకుండా చూడాలని స్పష్టం చేశారు. ఎరువుల కొరత అనే సమస్య ఉన్నట్లు ఎక్కడ నుంచి సమాచారం వచ్చినా రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని దిశానిర్ధేశం చేశారు.కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం ధరియాల తిప్ప సమీపంలో సముద్రంలో ఓఎన్జీసీ గ్యాస్ పైప్ లీక్ ఘటనపైనా సీఎం అధికారులతో మాట్లాడారు. రాత్రి 1.30 గంటకు గ్యాస్ లీక్?తో మంటలు భారీగా ఎగిసి పడ్డాయని గంటన్నర వ్యవధిలోనే గ్యాస్ సరఫరా నిలిపివేసి లీక్?ను ఆపేశారని అలానే ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగలేదని అధికారులు సీఎంకి వివరించారు. లీక్ అయిన పైప్?ను మొత్తం తనిఖీ చేసి సమీప గ్రామాల ప్రజలు ఆందోళనకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

## ఓటర్ల పెంపు కోసంనిధులు అందలేదు

### -రాజ్యసభకు తెలిపిన కేంద్రం



**టీ మీడియా, ఆగస్ట్ 22,న్యూఢిల్లీ :** 2014 నుండి 2024 వరకు "భారత్లో ఓటర్ల నమోదు కోసం యుఎస్ఎఐడి నుండి 21మిలియన్ డాలర్లు అందలేదు లేదా అందించలేదు, ఓటర్ల నమోదుకు సంబంధించి ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించలేదు" అని కేంద్రం రాజ్యసభకు తెలిపింది. భారత ఎన్నికల్లో ఓటర్ల సంఖ్యను పెంచడానికి యుఎస్ఎఐడి నిధుల వినియోగాన్ని సూచించే నివేదికలపై తీసుకున్న చర్యల గురించి సిపిఐ(ఎం) ఎంపి జాన్ బ్రిట్టాస్ గురువారం అడిగిన ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన సింగ్ లిఖిత పూర్వక సమాధానమిచ్చారు.ఫిబ్రవరి 28న, విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఇఎ) న్యూఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయాన్ని "గత పదేళ్లలో భారత్లో యుఎస్ఎఐడి సాయం లేదా నిధులకు సంబంధించిన అన్ని ప్రాజెక్టులకు (భారత ప్రభుత్వంతో ఏడు భాగస్వామ్య ఒప్పందాల కింద అమలు చేయబడుతున్నవి కాకుండా) చేసిన ఖర్చుల వివరాలను అత్యవసరంగా అందించాలని కోరింది" అని సమాధానంలో పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు అమలు చేయచబడిన ఎన్జిఒలు లేదా అమలు చేసే భాగస్వాముల జాబితాను కూడా ఎంఇఎ కోరిందని అన్నారు.2014 నుండి 2024 వరకు భారతదేశంలో యుఎస్ఎఐడి నిధులను అందించినట్లు" జులై 2న అమెరికా రాయబార కార్యాలయం డేటాను పంచుకున్నట్లు ఆయన తెలిపారు. వాటిలో అమలు చేసిన భాగస్వాముల వివరాలు, లక్ష్యాలు మరియు చేపట్టిన కార్యాచరణ ఫలితాలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు.అయితే 2014 నుండి 2024 వరకు భారతదేశంలో ఓటర్ల నమోదు కోసం యుఎస్ఎఐడి నిధులను తీసుకోలేదు మరియు అందించలేదు. అమెరికాలో యుఎస్ఎఐడి కార్యకలాపాలపై సమీక్ష కొనసాగుతున్నప్పుడు.. ప్రపంచవ్యాప్తంగా ఎన్నికలు మరియు రాజకీయ ప్రక్రియ బలోపేతం కోసం కన్సార్టియం (సిఇపిపిఎస్) ప్రాజెక్టులకు యుఎస్ఎఐడి నిధుల్లో 486 మిలియన్ డాలర్లను రద్దు చేస్తున్నట్లు, వీటిలో భారత్లో ఓటర్ల నమోదును పెంచడానికి కేటాయించిన 21 మిలియన్ డాలర్లు కూడా ఉన్నట్లు 2025, ఫిబ్రవరి 16న యుఎస్ ప్రభుత్వ సామర్థ్య విభాగం ఎక్స్లో పేర్కొందని లేఖలో తెలిపారు.జులై 1 నుండి యుఎస్ఎఐడి కార్యకలాపాలు అధికారికంగా నిలిచిపోయాయి. ఆ కార్యక్రమాల్లో సుమారు 83శాతం రద్దు చేయబడ్డాయి. సిబ్బందిలో 94శాతం మందిని తొలగించారు. యుఎస్ఎఐడి మిగిలిన కార్యకలాపాలు మరియు విదేశీ సహాయ నిర్వహణలో మిగిలిన 17శాతం బాధ్యతను విదేశాంగశాఖ స్వీకరించిందని అన్నారు. యుఎస్ఎఐడి కార్యకలాపాలను పూర్తిగా ఈ ఏడాది సెప్టెంబర్తో పూర్తిగా నిలిపివేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.గత మూడేళ్లుగా భారతదేశంలోని అన్ని యుఎస్ఎఐడి ప్రాజెక్టులపై ఖర్చుల వివరాలను అమెరికా రాయబార కార్యాలయం నుండి కేంద్ర ప్రభుత్వం స్వీకరించిందా అని కూడా బ్రిట్టాస్ ప్రశ్నించారు. 2022,2023 మరియు 2024 సంవత్సరాలకు మంత్రిత్వ శాఖకు అందుబాటులో ఉంచిన యుఎస్ఎఐడి కేటాయింపుల లబ్ధిదారుల వారీగా వివరాలను అనుబంధ- ఎలో ఉంచామని కేంద్రమంత్రి తెలిపారు.ఈ ఏడాది మార్చిలో కూడా యుఎస్ఎఐడికి సంబంధించి రాజ్యసభలో బ్రిట్టాస్ ప్రశ్నించిన సంగతి తెలిసిందే.

## లంచం తీసుకుంటు పట్టుబడ్డ సబ్ రిజిస్ట్రార్



**టీ మీడియా, ఆగస్ట్ 22,ఆదిలాబాద్ :** ఏసీబీ వలకు మరో అధికారి చిక్కాడు. లంచం తీసుకుంటూ ఆదిలాబాద్ జిల్లా సబ్ రిజిస్ట్రార్ పట్టుబడ్డాడు. శుక్రవారం మధ్యాహ్నం రిజిస్ట్రార్ కార్యాయంలో బాధితుడు మన్సూర్ఖాన్ నుంచి సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాస్ రెడ్డి రూ. 5 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. బేల మండలం సిరిసన్నకు చెందిన మన్సూర్ ఖాన్ గిఫ్ట్ డీడ్ కోసం డాక్యుమెంట్ రైటర్ ద్వారా రిజిస్ట్రార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు.గిఫ్ట్ చేయడానికి సబ్ రిజిస్ట్రార్రూ. 10 వేలు డిమాండ్ చేశారు. రూ.5 వేలకు ఒప్పందం కుదరగా మధ్యాహ్నం సమయంలో సబ్ రిజిస్ట్రార్ లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అధికారితోపాటు సిబ్బందిని విచారిస్తున్నారు

## కూన శ్రీనివాస్ గౌడ్ కి ఆహ్వానం

**అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు**



**టీ మీడియా, ఆగస్టు 22, మేడ్చల్ :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో శ్రీ శ్రీ నల్లగుట్ట లక్ష్మినరసింహ స్వామి దేవస్థానం గేట్ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు కెకెయం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ ని ప్రత్యేక ఆహ్వానాన్ని అందజేశారు.అనంతరం కూన శ్రీనివాస్ గౌడ్ ఆహ్వానన్ని స్పందించి సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో ఇంద్రసేనా రెడ్డి, ఇంద్రసేన గుప్తా, నర్సింహ రెడ్డి, శ్రీరాములు, యాదగిరి గార్లతో పాటు తదితరులు పాల్గోన్నారు..

## అభివృద్ధి పనులపై స్పందించిన - కొలన్ హన్మంత్ రెడ్డి



**టీ మీడియా, ఆగస్టు 22, మేడ్చల్ :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బహదురుపల్లి 13వ వార్డు స్మశాన వాటిక, వినాయక నగర్ కాలనీలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక కాలనీ వాసులు ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి , సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితంగా అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, కాలనీ అధ్యక్షులు ఎండి సలీమ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగభూషణం, గణేష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.




## డిఆర్ఎస్ ఎంయూఎన్ వేడుకలు

**హాజరైనఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**టీ మీడియా, ఆగస్టు 22, మేడ్చల్:**గుండ్ల పోచంపల్లి మైసమ్మ గూడ లో గల డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో నిర్వహించిన "డిఆర్ఎస్ ఎంయూఎన్ 2025" కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి ఈవెంట్ లను నిర్వహించడం ద్వారా విద్యార్థులలో సామాజిక స్పృహ, క్లిష్టతరమైన సమస్యల పరిష్కారం, నాయకత్వ లక్షణాలు వంటి వాటినిపెంపొందించుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఏకె.అగర్వాల్, గర్వ్ అగర్వాల్, ప్రిన్సిపల్ వేణు గోపాల్, పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.